



శతకాలు


భక్తి,జ్ఞాన,నీతి

దృష్టాంత శతకము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050016741


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

దృష్టాంత శతకము

శ్రీకుసుమదేవునిచే రచియింపఁబడి

గోవిందరాజు హరిశ్చంద్రరావుచే
నాంధ్రీకరింపఁబడినది.

మొదటికూర్పు.

కాకినాడ
:
సి. హెచ్. కైలాసరావుబ్రదర్సువారి
కమలా ముద్రాక్షరశాలయందుముద్రింపఁబడి
గో. హరిశ్చంద్రరావుచే ప్రకటింపఁబడినది.
1926.

శ్రీరస్తు.

దృష్టాంతశతకము

(శ్రీ కుసుమదేవ కృతము)

1. శ్లో. శివస్మరణమేవైకం సంసారాస్తకనాశకం ।
ఘనౌఘఘోరదావాగ్ని నిర్వాపణపటుర్భవేత్ ॥

టీక — శివస్మరణం = శివునియొక్క స్మరణము; ఏకం ఏవ = ఒక్కటిమాత్రమే; సంసారఅస్తకనాశకం = సంసారమను మృత్యువునునశింపఁజేయునది, (ఇందుకు దృష్టాంత మెట్లనఁగా) ఘన = మేఘముల, ఓఘః = సమూహము, ఘోర = భయంకరమగు, దావ అగ్ని = అడవి మంటయొక్క, నిర్వాపణ = చల్లార్చుటయందు, పటుః = శక్తికలది, భవేత్ = అగును.

తాత్పర్యము — మేఘపటలము దావానలమునుబోఁగొట్టునట్లు పరమేశ్వరస్మరణముమాత్రమే సంసారదుఃఖము నంతయు నడఁచింపఁగలదు. కృపారస పరిస్రుతికిని ఘనాపాతమునకును సామ్యములభ్యమగుచున్నది. ఇష్టదేవతాస్మరణమీశ్లోకమున నుద్దేశింపఁబడినది.

2. శ్లో. సాధురేవపరిక్షీణస్స్యాత్స్వగుణామృతచర్వణే ।
నవచూతాంకురాస్వాదకుశలః కోకిలః కిల.

టీక — సాధుః ఏవ = సజ్జనుఁడు మాత్రమే, సత్ గుణ = సజ్జనుల సుగుణమను, అమృత = అమృతముయొక్క; చర్వణే = రుచిగని పెట్టుటయందు; పరిక్షీణః = కుశలుఁడు; స్యాత్ = అగును. (ఎట్లన,) నవచూత = క్రొత్తమామిడియొక్క; అంకుర = మొలకల

యొక్క, ఆస్వాద=రుచిచూచుటయందు, కుశలః=నేర్పుగలది, కోకిలః=కోకిలయే, ఖలు=కదా.

తా—సజ్జనుల సౌజన్యముయొక్క సారమును సజ్జనులే గ్రహింపఁగల్గుదురు. లేతమామిడిచిగుళ్లరుచిని కోకిలయేయెఱుంగును, కాకియెఱుంగదు. అమృతశబ్దము వలన సాధుజనులపరోపకార ప్రావణ్యము ధ్వనితము. కోకిలమాత్రమే యెఱుఁగునని యెట్లు చెప్పఁగలమందురేని, కుశలఃకోకిలఃకిల అనిప్రయోగించుటచే దానికలరవము వలన నీవిషయమూహింపఁదగియున్నదని తెలియనగు. ఈశ్లోకమువలన 'విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమం' అను న్యాయమునుసూచించి, తనగ్రంథమును విమర్శించుటకు విద్వాంసులే తగినవారని గూఢముగాఁ దెలియఁజేయుచున్నాఁడు.

3. శ్లో. దుర్జనో దూషయత్యేవ సతాంగుణగణంక్షణాత్
మలినీకురుతేధూమః సర్వథాఽమలినాంబరం॥

టీ—దుర్జనః=దుష్టుఁడు, సతాం=సత్పురుషులయొక్క; గుణగణం=సద్గుణసముదాయమును; క్షణాత్=క్షణములో; దూషయతి ఏవ=దూషించియేతీరును; (ఎట్లన,) ధూమః=పొగ; అమలినఅంబరం=నిర్మలంబగు నాకాశమును; సర్వథా=అన్నివిధములచేతను; మలినీకురుతే=మాలిన్యయుక్తమైనదానిఁగాఁజేయును (అట్లు తోఁపింపఁజేయును)

తా—సాధువులందున్న సుగుణములఁ గప్పిపుచ్చి లేనిదుర్గుణములను వారియందారోపించుట దుష్టునిపనియైయున్నది. నిజముగా నిర్మలంబగు నాకాశమే నావరించు దానియందు మలినత్వభ్రాంతిని ధూమముకలుగఁజేయుఁగదా. కాని "అమలినాంబరం" అనుటవలన, నట్టి దూషణములవలన సజ్జనులకు వాస్తవముగాఁ గళంకము రానేరదని సూచన. ఈశ్లోకమున గ్రంథకర్త గూఢముగాఁగువిమర్శకుల నిందించుచున్నాఁడు. "దూషయతి ఏవ" లోని ఏవ వలన నట్టివారి బుద్ధిహీనతయు సాహసమును బయల్పడుచున్నవి.

4. శ్లో॥ యథాదోషోవిభాత్యస్య జనస్య నతథాగుణః
ప్రాయశఃకళంక ఏవేందోఃప్రస్ఫుటో, నప్రసన్నతా॥

టీ—అస్య, జనస్య=ఈజనమునకు, యథా=ఎట్లు(ఎంతసులభముగా); దోషః=తప్పు; విభాతి=స్ఫురించునో; తథా=అట్లు (=అంతసులభముగా); గుణః=మంచి; నవిభాతి=ప్రకాశింపదు. (ఇందుకు దృష్టాంతము,) ప్రాయః=తఱచుగా; ఇందోః=చంద్రునియొక్క; కళంక ఏవ=మచ్చయే; ప్రస్ఫుటః=మిక్కిలి స్పష్టముగాఁ గనఁబడును. ప్రసన్నతా=స్వచ్ఛత్వము [ఆహ్లాదకత్వాదిగుణపుంజము] నప్రస్ఫుటా=స్ఫుటముకాదు.

తా—లోకములో సామాన్యముగాఁ జంద్రునిఁజూచినప్పుడు తద్గతకళంకమే గోచరించును, ఆహ్లాదమును గలిగించునట్టి కిరణావళికాదు. అటులనే యితరులకావ్యాదులందుఁ దఱచుగా దోషములు స్ఫురించినంతశీఘ్రముగా గుణములు స్ఫురింపవు. కాఁబట్టి మాకీగ్రంథమందున దోషములు కనఁబడుచున్నవని తలంచి పరాఙ్ముఖభావముఁ జెందక బుద్ధిని వినియోగించి పరిశీలనమొనర్పుఁడని చదువరులను గవి ప్రార్థించుచున్నాఁడు.

5. వివేక ఏవవ్యసనం పుంసాం క్షపయితుం క్షమః।
అపహర్తుం సమర్థోఽసౌరవిరేవయథాతమః॥

టీక—వివేకః ఏవ=జ్ఞానమే, పుంసాం=మానవుల, వ్యసనం=దుఃఖమును, క్షపయితుం=పోఁగొట్టుటకు, క్షమః=సమర్థమైనది. యథా=ఎట్లన, అసౌ=ప్రసిద్ధుఁడగు, రవిః ఏవ=సూర్యుఁడే, తమః=అంధకారమును, అపహర్తుం=నశింపఁజేయుటకు, సమర్థః=సమర్థుఁడు.

తా—సూర్యుఁడొక్కఁడే చీఁకటినిధ్వంసముఁజేయునట్లు, జ్ఞానమే ప్రాణులతాపత్రయంబు నుపశమింపఁజేయును. అనుబంధచతుష్టయములో విషయము జ్ఞానము, ఫలము దుఃఖోపశమనంబు.

6 ప్రాయః సన్త్యుపదేశార్హా ధీమన్తో, నజడాశయాః
తిలాః కుసుమసౌగంధ్యగ్రాహిణో, నయవాః క్వచిత్॥

టీ—ప్రాయః=తఱచుగా, ధీమన్తః=బుద్ధిగలవారు, ఉపదేశఅర్హాః=ఉపదేశముచేయఁబడుటకుఁ దగినవారై, సన్తి=ఉన్నారు, జడఆశయాః=మందమతులు,

న=కారు,(ఎట్లన,) తిలాః=నూవులు, కుసుమ=పుష్పములయొక్క, సౌగంధ్య=పరిమళమును, గ్రాహిణః=ఆకర్షించునవియైయున్నవి, యవాః=యవగింజలు, న=కావు.

తా—తఱచుగా బుద్ధిమంతులే విద్యనుగ్రహింపసమర్థులు, వారికిఁజేసినయుపదేశము సార్థకమగును. మందమతులకుపదేశించుట బూడిదయందు హోమముఁజేయుటవంటిది. తిలలుపుష్పపరిమళము నాకర్షింపఁగలవు, యవలుగాదుకదా.

7. చిన్త్యతేనయఏవాదావమందంసముపేప్సుభిః
వినమ్యపూర్వం సింహోఽపి హన్తిహస్తినమోజసా॥

టీ—అమన్దం=అమన్దమయినదానిని, సముపేప్సుభిః=పొందఁగోరువారిచే, ఆదౌ=మొదట, నయఃఏవ=వినయమార్గమే, చాకచక్యముగా, చిన్త్యతే=ఆలోచింపఁబడుచున్నది. (ఎట్లన,) సింహఃఅపి=సింగముగూడ, (మొదట)వినమ్య=వంగి(పిమ్మట) ఓజసా=సామర్థ్యముతో, (ఎగిరి) హస్తినం=ఏనుఁగును, హన్తి=చంపుచున్నది.

తా—గొప్పపరాక్రమముగల సింగముగూడ మొదట భూమిపైకొఱఁగిపిమ్మట నకస్మాత్తుగా నెగిరి గజకుంభస్థలముపైఁబడి జయమునందును, సామదాన భేదోపాయములలో మొదట సామమునే ప్రయోగించుటమంచిది.

8. సంస్థితస్యగుణోత్కర్షఃప్రాయఃప్రస్ఫురతిస్ఫుటం
దగ్ధస్యాగురుఖండస్య స్ఫారీభవతి సౌరభం

టీ—ప్రాయః=తఱచుగా, సంస్థితస్య=చనిపోయినవానియొక్క (చనిపోయినపిమ్మట) గుణోత్కర్షః=సద్గుణాధిక్యము, స్ఫుటం=స్పష్టముగా, లోకస్య=లోకమునకు) ప్రస్ఫురతి=స్ఫురించును, (ఎట్లన) దగ్ధస్య=కాల్పఁబడిన, అగురుఖండస్య=అగురుముక్కయొక్క, సౌరభం=పరిమళము, స్ఫారీభవతి=అధికమగుచున్నది.

తా—అగురుముక్క గాల్పఁబడినతరువాత పరిమళమధికతరముగాఁగ్రమ్మియొప్పును, అట్లే యొకనిమంచి వాఁడు జనిపోయినపిమ్మట లోకమునకు స్పష్టతరముగాఁదోఁచును.

9. మనస్వీహృదయంధత్తే రోషేణైవప్రసన్నతాం
భస్మనాముకురఃప్రాయః ప్రసాదంలభతేతరాం॥

దృష్టాంతశతకము.

టీ—మనస్వీ=అభిమానముగలవాఁడు, హృదయం=హృదయము, కోః కోపించుటయను సాధనము చేతనే, ప్రసన్నతాం=నిర్మలత్వమును, ధత్తే=సం ప, (ఎట్లన) ప్రాయః=తఱుచుగా, ముకురః=అద్దము, భస్మనా=బూడిదచేత, ప్ర తం=నైర్మల్యమును, లభతేతరాం=అధికతరముగాఁబొందుచున్నది.

తా—భస్మముబూయుటచే నద్దము స్వచ్ఛతనొందినచందమున, కోపించుటచే నభిమానుల హృదయఫలకము మరల స్వస్థతఁజెందుచున్నది.

10. ఉత్తమఃక్లేశవిక్షోభం క్షమఃసోఢుం, నహీతరః
మణిరేవమహాశాణఘర్షణం, నతుమృత్కణః॥

టీ—ఉత్తమః=ఉత్తముఁడు, క్లేశవిక్షోభం=క్లేశములవలనగల్గిన యాందోళ మును, సోఢుం=సహించుటకు, క్షమః=శక్తుఁడు, నహి ఇతరః=అన్యుఁడుగాఁడు,(ఎట్ల న,) మణిః ఏవ=మణియే, మహాశాణ=గొప్పసానయొక్క ఘర్షణం=రాపిడిని (సంఘ ర్షణమును) సోఢుంక్షమః=సహింపసమర్థమైనది, మృత్కణః, తు=మట్టిబెడ్డ న—కాదు.

తా—మణియే గొప్పసానరాపిడికి నిలువంగలదు, మట్టిబెడ్డగాదు. అటులనే యుత్తముఁడు క్లేశములవలని కలవరమునకుఁ జలింపఁడు! ఇతరుఁడు చలించును.

11 శ్లో॥ సజాతీయం వినావైరీ నజయ్యః స్యాత్కదాచన॥
వినావజ్రమణిం ముక్తామణిర్వేధ్యః కథంభవేత్॥

తా- ఒకశత్రువును జయింపవలెనన్న, వాతని వానినొకని మనపక్షమునకుఁదీసి కొని వానిసాహాయ్యముచే నాశత్రువును జయింపఁగలము- ముత్యమునకు రంధ్రముచే యుటకు వజ్రమణియావశ్యకము- ముక్తామణియు వజ్రమణియునొకజాతిలోఁజేరినవే-

12 శ్లో॥ సజ్జనాఏవసాధూనాం ప్రథయన్తిగుణోత్కరం
పుష్పాణాం సౌరభం ప్రాయస్తనుతే దిక్షుమారుతః॥

తా—సజ్జనులుమాత్రమే సాధువులమంచిగుణోత్కరం లోకమునకుఁదెలియఁజేయు దురు, వాయువు పుష్పముల పరిమళమును దూరముగా వ్యాపింపఁజేయును-

దృష్టాంతశతకము.

13 శ్లో- ఉపకర్తుం యథాస్వల్పః సమర్థోనతథామహాన్
ప్రాయఃకూపస్తృషాంహన్తి సతతంనతువారిధిః

తా—బావిమంచినీటిచే మనదాహమునుదీర్చును, సముద్రమట్లుగాదు. అటులనే తలఁచుగాఁ దక్కువవాఁడే మనకుపకారముఁజేయఁగలఁడు, గొప్పవాఁడు మనతో మాటాడుటకైనను సిగ్గుపడును.

14 శ్లో॥ సతిశీలేగుణాభాన్తి పుంసాం శౌర్యాదయః పునః
యౌవనే సత్యలంకారా ఆభాం బిభ్రతిసుభ్రువః॥

తా—ఎంతటిఅందకత్తెయినను యౌవనముండినపిదప కంకణాద్యాభరణములు శోభనుగలుగఁజేయును. ముదిమిగలదాని యలంకారములకేశోభయులేదు. అటుల మంచిప్రవర్తన గలవానికిఁ బరాక్రమాదిగుణములుశోభించును, లేనిచోనిష్ఫలములు-

15- శ్లో॥ జడేప్రభవతి ప్రాయోదుఃఖం బిభ్రతిసాధవః
శీతాంశావుదితేపద్మాః సంకోచం యాన్తివారిణి॥

తా—దుర్మార్గుఁడు వృద్ధినొందుటవలన సాధువులకు ఖేదముజనించుచున్నది-చంద్రుఁడుదయించెనేనిఁ బద్మములుభయపడి ముడుచుకొని నీటియందడఁగియుండు-

16 శ్లో॥ గుణేనస్పృహణీయః స్యాన్నరూపేణయుతోజనః
సౌగన్ధ్యవర్జ్యం నాదేయం పుష్పం కాన్తమపిక్వచిత్॥

తా—పరిమళములేని పువ్వును సుందరమయినను స్వీకరింపఁదగదు- అటులనే సుగుణములులేని పురుషుఁడందమయిన వాఁడైనను గోరఁదగినవాఁడు కాఁడు-

17 శ్లో॥ కశ్చిత్కస్యచిదేవస్యాత్సుహృద్విస్రమ్భభాజనం
పద్మంవికాసయత్యర్కః, సంకోచయతికైరవం

తా—మిత్రుఁడు పద్మమునకుమాత్రమేమిత్రము- ఒకఁడు కొందఱకుమాత్రమే మిత్రము. కలువకుమిత్రుఁడు శత్రువు, అటులనే యితరులకొకఁడు శత్రువు- ఒకఁడే యందఱకును హితుఁడు కాఁజాలఁడు.

18 శ్లో॥ ఈశ్వరా పిశునాకౌశల్యాద్బిభ్రతీతికిమద్భుతం
ప్రాయోనిధయఏవాహీన్ ద్విజిహ్వాన్దధతేతరాం॥

తా—పూడ్చియుంచిన బంగారుమున్నగు వస్తువుల నాశ్రయించి రెండునాలు కలుగల పాములుండునని ప్రసిద్ధి. అటులనే ప్రభువులనాశ్రయించి రెండునాలుకలుగల వారు (కొండెగాండ్రు) ఉందురు. ఆశ్చర్యమేల?

19 శ్లో॥ సంపద్యాస్తే పరైస్సాకం, విపదిస్వజనైర్జడః
జృంభత్యంభోరుహే భృంగైః, శుష్యత్యుదకశైవలైః

తా—సంపదగలదినములలో నీచుఁడు తనవారిని రోసి పరులతోఁ గాలక్షేపము చేయును, ఆపదవచ్చినప్పుడు మాత్రము మరలఁదనవారిని జేరును. పద్మము వికాసము నందినప్పుడు తుమ్మెదలఁగూడియుండును, ఎండినప్పుడు తల్లియనఁదగిన నీటికిని సోదరులనఁదగిన నాచుమొదలగువానికిని ప్రాలును.

20 శ్లో॥ నీచావమానమలినాం యోభుంక్తే సంపదంపుమాన్
లశునాక్తాం సకర్పూరచర్చాం వితనుతే తనౌ.

తా—ఎవ్వఁడు నీచులసేవించి వారివలన నవమానంబునొందియు ద్రవ్యమార్జించి దానిననుభవించునో, వాఁడు నెల్లుల్లిపాయతో మిళితమయిన కర్పూరలేపనము దేహమునకుఁబూసికొనువానితో సమానుఁడు!

21 శ్లో॥ వ్యసనానంతరం సౌఖ్యంస్వల్పమప్యధికాయతే
కషాయరసమాస్వాద్య స్వాద్వతీవాంబుజాయతే.

తా—కష్టమనుభవించినపిమ్మట స్వల్పసుఖమయినను గొప్పదిగాఁదోఁచును, చేదునాస్వాదించిన నోటికి నీరు మిక్కిలి మధురముగాఁ దోఁచునుగదా.

22 శ్లో॥ గుణానామన్తరంప్రాయస్తజ్ఞోజానాతి నేతరః
మాలతీ మల్లికామోదం ఘ్రాణంవేత్తి, నలోచనం॥

13 శ్లో- ఉపకర్తుం యథాస్వల్పః సమర్థో నతథామహాన్
ప్రాయఃకూపస్తృషాంహన్తి సతతంనతువారిధిః

తా—బావిమంచినీటిచే మనదాహమునుదీర్చును, సముద్రమట్లుగాదు. అటులనే తెలుచుగాఁ దక్కువవాఁడే మనకుపకారముఁజేయఁగలఁడు, గొప్పవాఁడు మనతో మాటాడుటకైనను సిగ్గుపడును.

14 శ్లో॥ సతిశీలేగుణాభాన్తి పుంసాం శౌర్యాదయః పునః
యౌవనే సత్యలంకారా ఆభాం బిభ్రతిసుభ్రువః॥

తా—ఎంతటిఅందకత్తెకయినను యౌవనముఁడినపిదప కంకణాద్యాభరణములు శోభనుగలుగఁజేయును. ముదిమిగలదాని యలంకారములకేశోభయులేదు. అటుల మంచిప్రవర్తన గలవానికిఁ బరాక్రమాదిగుణములుశోభించును, లేనిచో నిష్ఫలములు.

15- శ్లో॥ జడేప్రభవతి ప్రాయోదుఃఖం బిభ్రతిసాధవః
శీతాంశౌ వృదితేపద్మాః సంకోచం యాన్తివారిణి॥

తా—దుర్మార్గుఁడు వృద్ధినొందుటవలన సాధువులకు ఖేదముజనించుచున్నది- చంద్రుఁడుదయించెనేనిఁ బద్మములుభయపడి ముడుచుకొని నీటియందడఁగియుండు-

16 శ్లో॥ గుణేనస్పృహణీయః స్యాన్నరూపేణయుతో జనః
సౌగన్ధ్యవర్జ్యం నాదేయం పుష్పం కాన్తమపిక్వచిత్॥

తా—పరిమళములేని పువ్వును సుందరమయినను స్వీకరింపఁదగదు- అటులనే సుగుణములులేని పురుషుఁడందమయిన వాఁడైనను గోరఁదగినవాఁడు కాఁడు-

17 శ్లో॥ కశ్చిత్కస్యచిదేవస్యా త్సుహృద్విస్రమ్భభాజనం
పద్మంవికాసయత్యర్కః, సంకోచయతికైరవం

తా—మిత్రుఁడు పద్మమునకుమాత్రమే మిత్రము- ఒకఁడు కొందఱకుమాత్రమే మిత్రము. కలువకుమిత్రుఁడు శత్రువు, అటులనే యితరులకొకఁడు శత్రువు- ఒకఁడే యందఱకును హితుఁడు కాఁజాలఁడు.

దృష్టాంతశతకము.

18 శ్లో॥ ఈశ్వరాపిశునా కౌశశ్వద్బిభ్రతి తికిమద్భుతం
ప్రాయేణాశ్రయవాహీక్ ద్విజిహ్వస్తధ తేతరాం॥

తా—పూడ్చియుంచిన బంగారుమున్నగు వస్తువుల నాశ్రయించి రెండునాలుకలుగల పాములుండునని ప్రసిద్ధి. అటులనే ప్రభువులనాశ్రయించి రెండునాలుకలుగలవారు (కొండెగాండ్రు) ఉందురు. ఆశ్చర్యమేల?

19 శ్లో॥ సంపద్యాస్తేపరైస్సాకం, విపదిస్స్వజనైర్జడః
జృంభత్యంభోరుహే భృంగైః, శుష్యత్యుదకకీటకైః

తా—సంపదగలదినములలో నీచుఁడు తనవారిని రోసి పరులతోఁ గాలక్షేపము చేయును, ఆపదవచ్చినప్పుడు మాత్రము మరలఁదనవారిని జేరును. పద్మము వికాసము నందినప్పుడు తుమ్మెదలఁగూడియుండును, ఎండినప్పుడు తల్లియనఁదగిన నీటికిని సోదరులనఁదగిన నాచుమొదలగువానికిని ప్రాలును.

20 శ్లో॥ నీచాపమానమలినాం యోభుంక్తే సంపదం పుమాన్
లశునాక్తాం సకర్పూరచర్చాం వితనుతే తనౌ.

తా—ఎవ్వఁడు నీచుల సేవించి వారివలన నవమానంబునొందియుద్రవ్యమార్జించి దానిననుభవించునో, వాఁడు వెల్లుల్లిపాయతో మిళితమయిన కర్పూరలేపనమును దేహమునకుఁబూసికొనువానితో సమానుఁడు!

21 శ్లో॥ వ్యసనానంతరం సౌఖ్యంస్స్వల్పమప్యధికాయతే
కషాయరసమాస్వాద్య స్వాద్వతీవాంబుజాయతే.

తా—కష్టముననుభవించినపిమ్మట స్వల్పసుఖమయినను గొప్పదిగాఁదోఁచును, చేదునాస్వాదించిన నోటికి నీరు మిక్కిలి మధురముగాఁ దోఁచునుగదా.

22 శ్లో॥ గుణానామన్తరంప్రాయ స్సజ్ఞో జానాతి నేతరః
మాలతీ మల్లికామోదం ఘ్రాణంవేత్తి, నలోచనం॥

తా—మాలతీపుష్పపరిమళమెట్లుండునో మల్లికాకుసుమగంధ మెట్లుండునో ముక్కుకని పెట్టఁగలదు, అదికంటికి సాధ్యముకాదు. అటులనే గుణముల తారతమ్యమును విజ్ఞులు గుర్తెఱుంగుదురు, ఇతరులకు మంచియుఁ జెడ్డయుఁ దెలియవు.

23 శ్లో॥ పరివృద్ధవయసః పుంసోధియః పాకః పరివర్ధతే
జీర్ణస్య చందనతరోరామోదః కిల జాయతే॥

తా—వయసు ముదిరినకొలఁది ననుభవము హెచ్చును, బుద్ధిపరిపక్వమగుచుండును. చందనవృక్షము ముసలిదైనప్పుడేకదా సుగంధముతో నొప్పును.

24 శ్లో॥ ధనాగమేఽధికం పుంసాం లోభమభ్యేతి మానసం
నిదాఘకాలే ప్రాలేయః శైత్యం ప్రాప్నోవహాత్యలం॥

తా—ధనము వచ్చినప్పుడింకను రావలెననుగోరికను మనస్సుపొందుచుండును. గ్రీష్మకాలమువచ్చినప్పుడింకను జాలవనికాఁబోలును జల్లవనమును మంచువహించుచున్నది. (గ్రీష్మకాలమున వేడికి మంచుకరఁగి చల్లపడును)

25 శ్లో॥ కామాయ స్పృహయత్యాత్మా సంయతోఽపి మనీషిణః
దీర్ఘనియమితో వృతశాశప్పగ్రాసాయధావతి

తా—నిగ్రహింపఁబడి శమసుఖము ననుభవించుచున్న బుద్ధిమంతునిచిత్తము నైతము కామోపభోగములకొఱకు వలవించుచుండును. వర్షాదిబాధలులేనికాలయందుఁ బోషింపఁబడినదైనవృషభము పచ్చినిగడ్డిమేయుటకై బయటకుఁబరువిడుచుండును.

26. శ్లో॥ సహజోఽపి గుణః పుంసాంసాధువాదేన వర్ధతే
కాసీసద్రవ్యలేపేన కాంతిం వహతి కాంచనం

తా—మానవునకు స్వయముగాఁబుట్టిన మంచిగుణము సాధువులతోడి సంభాషణముచే నధికమై పరఁగు. బంగారమునకు స్వతఃసిద్ధమయిన కాంతియున్నను, నది కాసీసద్రవ్యలేపముచే హెచ్చుగాఁ బ్రకాశించుచున్నది.

27 శ్లో॥ నిందాంయః కురుతే సాధోస్తథా స్వందూషయత్యసౌ
ఖేధూలిం యస్త్యజే దుచ్చైర్మూర్ధ్నితస్యైవ సాపతేత్.

తా. ఆకసముపైఁ గోపించి బూడిదను వైచికొట్టినయెడల నది తనముఖముననే వచ్చిపడును. ఆకాశమునకేమియునష్టములేదు. అటులనే సజ్జనులపైఁ గోపించి వారిని దూషించిన పక్షమున నాదూషణములు తిరిగి తనకే తగులును, పాపఫలము తనపైఁ బడును. (సాధువుల సత్కర్మముయొక్క ఫలము వారినిదూషించినవారికిని, సాధువులాచరించిన పాపకర్మముయొక్క ఫలము వారిని దూషించిన వారికిని, జెందఁగలదనివేదము ప్రకాశించినది)

28. శ్లో॥ స్వభావం నైవ ముఞ్చన్తి సన్తస్సంసర్గతోఽసతాం।
న త్యజన్తి రుతం మఞ్జు కాకసంపర్కతః పికాః ॥

తా॥ దుష్టులయొక్క సాంగత్యమువలన సజ్జనులు తమ మంచిస్వభావము నెంతమాత్రమును విడిచిపెట్టరు. కోకిలలు మనోహరమగు తమ స్వరమును గాకుల సహవాసమువలన నెన్నడును విసర్జింపవు.

29 శ్లో॥ సమ్పత్తౌ కర్కశం చిత్తం ఖలస్యాపది కోమలం
శీతలం కఠినం ప్రాయస్తప్తం మృదు భవత్యయః॥

తా. దుష్టునకు సంపదయందు హృదయము కఠినమయినదియుఁ గష్టము సంభవించినపుడు మృదువయినదియు నగును. ఇనుము తలఁచుగాఁ జల్లనిదైనప్పుడు కఠినమయినదిగాను గాల్పఁబడినదైనప్పుడు మెత్తనయినదియు నగుచున్నది.

30. శ్లో॥ ప్రాయః ప్రకుప్యతి తరాం ప్రీత్యైవ చ ఖలో జనః
నయనం స్నేహసంపర్కాత్ కాలుష్యం సముపేత్యలం॥

తా. తలఁచుగా, దుర్జనుఁడగుమానవుఁడు స్నేహముచేతనే(ప్రీతిమాలినకొలఁది) అధికముగాఁ గోపించును. కన్ను నూనె తగులుటవలన మిక్కిలి మాలిన్యమును బొందుచున్నది. (స్నేహము = ప్రీతి. స్నేహము=నూనె)

31. శ్లో॥ శుభం వాప్యశుభం కర్మ ఫలే కాలమపేక్షతే।
శరద్యేవ ఫలన్త్యాశు శాలిర్న సురభౌ క్వచిత్॥

తా. మంచిదయిన కర్మగాని, చెడ్డదయినకర్మగాని, ఫలించుటకుఁ గాలమును

గోరుచున్నది. వరి కలతాక్కలయువందే శీఘ్రముగా ఫలించును. ఎక్కడను జైత్రము
న ఫలింపదు.

32. శ్లో॥ భోగేచ్ఛా నోపభోగేన భోగినాం జాతు శామ్యతి।
లవణేనారనాళేన తృష్ణా ప్రత్యుత జాయతే॥

తా. భోగులకు భోగములననుభవింపవలెనను వాంఛ విషయానుభవముచే నెన్నఁడు నుపశమింపదు. ఉప్పని గంజిచేత దాహము తగ్గుటకు మాఱుగా హెచ్చుచున్నది. (యయాతి కథయు నిందులకుదాహరణము)

33. శ్లో॥ దుర్లభో యో జనః ప్రాయో లభ్యతే స సజాతినా।
కర్ణకోటరగం వారి వారిణైవాపకృష్యతే॥

తా. ఏమానవుఁడు దుర్లభుఁడో, వాఁడు తఱచుగా సాజాతివానిచేతనే పొందఁబడుచున్నాఁడు. కర్ణరంధ్రమును జొచ్చిన నీరు నీటిచేతనే వెలుపలి కాకర్షింపఁబడుచున్నది. (అంపనివానినిఁ బట్టుటకు, వానికిసంబంధించినవాని నేప్రయోగింపనగు)

34. శ్లో॥ ఊర్జితం సజ్జనం దృష్ట్వా ద్వేష్టి నీచః పునఃపునః।
కవలీకురుతే పూర్ణం విధుం దివి విధుంతుదః॥

తా. ద్రవ్యాదిసంపన్నుఁడగు సజ్జనునిఁ జూచి నీచుఁడసూయఁజెంది మాటిమాటికిని వానితోఁ గలహించుచుండును. దివమందు దేదీప్యమానుఁడగు పూర్ణచంద్రుని రాహువు కబళముగాఁ జేసికొనుచున్నాఁడుకదా.

35. శ్లో॥ న లభన్తే వినోద్యోగం జన్తవః సమ్పదః పదం
సురాః క్షీరోద విక్షోభ మనుభూయామృతం పపుః॥

తా. ప్రాణులు ప్రయత్నము లేక యే సమ్పదల స్థానము నొందఁజాలరు. దేవతలు మొదట పాలకడలి కలవరమును బొందియే తుదకమృతమును ద్రావఁగల్గిరి. (మథన సమయమునఁ దరంగముల దెబ్బలు తగిలినవి. పిమ్మట నమృతప్రాప్తి)

36. శ్లో॥ సంపత్సు కోమలం చిత్తం సాధోరాపది కర్కశం।
సుకుమారం మహాపత్రం తరోః స్యాత్కఠినం శుచౌ॥

తా. సమ్పదయందు సాధువుయొక్క చిత్తము కోమలముగా నుండును; ఆప దయందుఁ గఠినమగు. వృక్షముయొక్క యాకు వసంతమున సుకుమారమై, గ్రీష్మమునఁ గఠినమై, యొప్పు.

37. శ్లో. గుణదోషావ వాప్యేతే పుంసాం సంశీలనాద్బుధైః ।
లబ్ధే పీయూషగరళే మథనాదమ్బుధేః సురైః॥

తా. పరిశీలనమువలన విద్వాంసులచేతఁ బురుషుల గుణములును దోషములును బొందఁబడుచున్నవి. (తెలియఁబడుచున్నవి) మథనము వలన సముద్రముయొక్క యమృతమును గరళమునుగూడ దేవతలచేఁ గనుఁగొనఁబడినవి.

38 శ్లో॥ ఆకరః కారణం జన్తో ర్దౌర్జన్యస్య న జాయతే ।
కాలకూటః సుధాసింధోరుద్భూతః ప్రాణహారకః ॥

తా. ఉత్పత్తిస్థానము ప్రాణియొక్క దౌర్జన్యమునకుఁ గారణముకాదు. కాలకూటము సుధాసింధువున నుద్భవించిన దయినను బ్రాణములను హరింపనగుచున్నది. (దుర్జనులకు సజ్జనులు పుట్టుట సంభవించుచున్నది. సజ్జనులకును దుర్జనులుద్భవింపఁగలరు)

39. శ్లో. స్వభావం న జహాత్యేవ సాధురాపద్గతోఽపి సన్।
కర్పూరః పావకస్పృష్టః సౌరభ్యం భజతే తరాం॥

తా. సత్పురుషుఁ డాపద నొందినవాఁడయినను దనస్వభావమును విడఁడు. కర్పూరమగ్నిదగ్ధమయినను సౌరభమునధికతరముగా నొందుచున్నది.

40 శ్లో॥ న వ్యాప్తిరేషా గుణినో గుణవాఞ్ఛాయతే ధ్రువం ।
చన్దనానల సంభూతం న భస్మ సురభి క్వచిత్॥

తా. మంచిగుణము గలవానివలన మంచిగుణము గలవాఁడవశ్యము జన్మించునను నియమములేదు. చన్దనము మంచివాసనగలది అయినను నగ్నిసంపర్కమున దానినుండి కలిగిన భస్మము సువాసనగలదికాదు. (వ్యాప్తిః=సాహచర్యనియమము: ఎచ్చటెచ్చటఁ గారణము గుణముగలదియో యచ్చటచ్చటఁ గార్యమును గుణము గలదియై యుండుననుమాట. దీనికి వ్యాప్తియనుపేరు చెప్పఁబడియె.)

41 శ్లో॥ అత్యాపత్సమయః సాధోః ప్రయాతి శ్లాఘనీయతాం
విధుర్విధుంతుదాస్యాంతర్విపత్కాలేఽపి సుందరః॥

తా. సాధువునకు ఆత్యాపత్సమయము శ్లాఘనీయత్వము నొందించుచున్నది. చంద్రుఁడు రాహుగ్రహణ విపత్కాలము నందును సుందరుఁడై యొప్పుచున్నాఁడు (సుందరుఁడు కాఁబట్టియే జనులు గుంపులుగుంపులుగా వచ్చి చూచుచుఁ బ్రస్తావించుచున్నారు లోకోపకారార్థము సజ్జనుఁడెట్టి కష్టదశయందు నిమగ్నుఁడైయున్నాఁడో యని ప్రజలను గొనుచుందురు. లేదా, యన్యాయముగా నట్టివానికి దుష్టుఁ డెట్టి విపత్తుఁ గలుగఁజేసెనో యని విచారించుచుందురు)

42 శ్లో॥ వినా పరీక్షాం నోతి సత్త్వం ప్రసిద్ధం జ్ఞాయతే సతః।
స్వర్ణస్య స్వర్ణతా నైవ బుధ్యాయతే కర్షణం వినా॥

తా. సజ్జనుని తత్త్వము పరీక్షలేకయే విస్పష్టముగాఁ దెలియఁబడదు. బంగారముయొక్క శుద్ధి కేవలము రంగును బట్టి తెలియదు; ఱాతిపై గీఁటుఁబెట్టుట వలనఁ బొడకట్టును. (పటాటోపములేని ఘనుని ఘనత పరీక్షవలనఁగాని ప్రకాశింపదు.)

43. శ్లో॥ ప్రాప్య విత్తం జడాస్తూర్ణం నిర్వృతిం యాన్తి నాన్యథా।
తోయమాసాద్య గర్జన్తి న రిక్తాస్తనయిత్నవః॥

తా. మందమతులు ధనమును బొంది వేగముగా నానంద మొందుచున్నారు; మఱియొకలాగునఁ గాదు. మేఘములు జలమును గ్రహించి గర్జించుచున్నవి. జలశూన్యములైనవి గర్జింపవు. (బుద్ధిమంతుఁడు ద్రవ్యము చేకూరనప్పుడును సంతోషము ననుభవింపఁగలఁడు. ద్రవ్యము లభించినప్పుడు హొంగఁడు. జలప్రాప్తివలన మేఘంబుభంగి బుద్ధిహీనుండు ధనలాభంబున నాడంబరంబు వహించును. రిక్తహస్తుండయిన సమయంబున శోచనీయదశఁ జెందియుండును)

44. శ్లో. కార్యాపేక్షీ జనః ప్రాయః ప్రీతిమావిష్కరోత్యలం
మాంసార్థీ సౌనికః శష్పైర్మేషం పుష్ణాతి పేశలం॥

తా. కార్యార్థియగు మనుష్యుఁడు ప్రాయికముగా నెక్కుడు స్నేహము

[illegible] మున్నాఁడు. మాంసార్థియగు [illegible] గాఁడు [illegible] మున్నాఁడు

45. శ్లో॥ దుర్జనో [illegible] తే యుక్త్యా [illegible] ॥

తా. దుర్జనుఁడు బుద్ధిమంతుని [illegible] యుక్తితో జయింపఁబడు [illegible] న్నాఁడు, కలహ [illegible]. [illegible] (విద్యావంతులకు [illegible] బుద్ధికముగా [illegible]. [illegible])

46. శ్లో॥ సుఖదుఃఖే సమే స్యాతాం జన్తూనాం క్లేశకారిణే।
మూర్ధ్ని స్థితానాం కేశానాం భవేతాం స్నానముణ్డనే॥

తా. సుఖదుఃఖములు రెండును ప్రాణులకుఁ క్లేశకారణత్వమునకై సమానము లయ్యెడిని. శిరమునందున్న వెంట్రుకలకుఁ జలము రాయుటయు గొరుగుటయుఁ గూడఁ గలుగుచుండును. (అందఱిచే శిరసావహింపఁబడిన వారికయినను సుఖము [illegible] దుఃఖముకూడఁ గలుగుచుండును; ఎంతగొప్పవారికయిన నాపదలుత్పన్నము [illegible]— ఇది "మూర్ధ్ని స్థితానాం" అనుమాటవలన సూచితము. మఱియుఁ [illegible] [illegible] జన్తువులకు సుఖము సంప్రాప్తమగుచుండును; [illegible], దుఃఖము సంభవించును. అదియునుంగాక, దుఃఖము లెట్లు క్లేశహేతువులో, [illegible], వివేకముగలవారికి విషయసుఖములుకూడఁ క్లేశకారణము లగుచున్నవని [illegible] [illegible] దుఃఖముతోఁగూడని సుఖము కలుగదుగదా. [illegible] మండనమునకుఁ [illegible] క్లేశ [illegible] [illegible] [illegible], సుఖము [illegible] [illegible])

దృష్టాంతశతకము.

47. శ్లో॥ దృష్టదుర్జనదౌరాత్మ్యైః సజ్జనే రజ్యతే మనః ।
ఆతప్యా పర్వతం పాన్థః సానౌ నిర్వృతి మేత్యలం ।

తా. చూడఁబడిన దుర్జనుని దౌరాత్మ్యముగల మనస్సు సజ్జనుని యందాసక్తమగుచున్నది. పాన్థుఁడు పర్వతమునెక్కి సానువునందు మిక్కిలి సుఖమొందుచున్నాఁడు. (కష్టమనుభవించినఁగాని సుఖముయొక్క విశేషము బోధపడదు. మొదటఁ బర్వతారోహణ క్లేశ మొందవలెను; అటుపిమ్మట దానిజాతిపైఁ బవ్వళించుట హాయిగానుండును. అటులనే దుష్టులచేష్టలకు విసిగియున్న చిత్తము సాధువుయొక్క గుణములకు రంజిల్లును.)

48. శ్లో॥ స్వభావసుభగం వస్తు న సంస్కారమపేక్షతే ।
ముక్తారత్నస్య శాణాశ్మఘర్షణం నోపయుజ్యతే ॥

తా. నిసర్గసుందరమయిన వస్తువు సంస్కారమునపేక్షింపదు. మౌక్తికమణికి శాణాశ్మఘర్షణముపయోగింపదుగదా. (కొంతమాలిన్యముగల పదార్థము ప్రథమంబున నందముగానుండక మాలిన్యముడిగిన పిదప నందమై కన్పట్టును. కాని, స్వాభావికముగా సుందరమైనది మలినత్వము కలదికాదుగావున దానికి సంస్కారముతోఁ బనిలేదు. సంస్కారణమనఁగా, మధ్య వచ్చిన దోషములను దూరము చేయుట. ముత్యము స్వభావము చేతనే తళుకుగలదిగాన దానికి తాతి రాపిడియక్కఱలేదు.)

49. శ్లో॥ మధ్యే మూర్ఛతి మూర్ఖాణాం విదుషాంనైవ నిర్గుణః ।
అన్తరే తమసాం దీపః శోభతే నార్కతేజసి ॥

తా. గుణహీనుఁడు మూర్ఖులమధ్యదూరి ప్రకాశించును; విద్వాంసులమధ్యఁగాదు. దీపము చీకటులసందున వెలుగొందుచున్నది; చణ్డభాస్కరుని తేజమునఁగాదు. (చెట్టులేనిచోట ఆముదపుచెట్టు మహావృక్షమనునట్లు విద్వాంసులులేనితావున గుణరహితుఁడును గొప్పవాఁడు; చీకటియందు దీపముయొక్క ప్రభ, పండితులగోష్ఠి నపండితునిమోము కాంతిహీనమయ్యెడిని; సూర్యునిప్రకాశమందు దీపముయొక్కదశ యిట్టిదో!)

50. శ్లో॥ దుర్గదేశప్రవిష్టశ్చేచ్ఛూరోఽప్యేతి పరాభవం ।
గాఢపఙ్కనిమగ్నాఙ్గో మాతఙ్గోఽప్యవసీదతి ॥

తా. చొరరానిచోటఁ బ్రవేశించెనేని శూరుఁడును బాధనొందెడిని. గాధపఙ్కమున మునిఁగిన యవయవములుగల గజమెంత గొప్పదయినను నశించునదియ. (దుర్భేద్యమయిన పద్మవ్యూహముఁజొచ్చి యభిమన్యుఁడు వినాశమొందెను. అతనిగతి మిక్కుటమయిన బురదయందుఁ దగుల్కొనిన మత్తేభముయొక్క గతివంటిదయ్యెను.)

51. శ్లో॥ యుక్త్యా పరోక్షం బాధేత విపక్షం క్షపణక్షమః ।
శోషయత్యచిరేణైవ పాత్రస్థమనలః పయః ॥

తా. కనఁబడకుండఁ దనకపకారముఁ గావించుచున్న శత్రువుల నిగ్రహాసమర్థుఁడయిన బుద్ధిమంతుఁడుపాయముచేతనే బాధించి జయింపవలెను. పాత్రమునందు దాగియున్న జలము నచిరకాలముననే యగ్నిపరోక్షుఁ డుపాయముచే శోషించుచున్నాఁడు. (లేదా, బాధించుట రెండు విధములు; పరోక్షము, సపరోక్షము. బాధించుట శత్రువునకుఁ దెలియకుండ నాతని బాధించుట మొదటిది. ఇదియొకఁడు లేనిసమయమున నాతని మిత్రులకడ నాతనిదూషించి యాతనికార్యమును చెఱచుటవంటిది. అగ్నికిని జలమునకును మధ్య పాత్రముగలదు; అగ్నిస్వయముగా, నపరోక్షముగా, జలమును శోషించుటలేదు, మొదటఁ బాత్రకు వేడిఁగలిగించి దానిచేతలోని యంబువులకును వేడిఁగలిగించుచున్నది; ఈరీతిగానే, ప్రబలుఁడగు విరోధిఁ బ్రత్యక్షముగా డీకొనుటకంటెఁ బరోక్షముగాఁ బ్రచ్ఛన్నముగా, నాయాద్యుపాయప్రయోగముచే సాధించుట మేలనిభావము. మొదటి యర్థమందు, "పరోక్షం" అనునది "విపక్షం" అనుదానికి విశేషణము—పరోక్షం విపక్షం; రెండవ యర్థమున, నయ్యది, "బాధేత" అను క్రియకు విశేషణము—పరోక్షం బాధేత)

52. శ్లో॥ నయేనాలఙ్కృతం శౌర్యం జయాయ న తు కేవలం ।
అన్నయుక్తం విషం భుక్తం పథ్యం స్యాదన్యథా మృతిః ॥

తా. నీతిశాస్త్రముచేత నుద్భవింపఁజేయఁబడిన పరాక్రమము జయమునకై చెల్లును. పరాక్రమ మొక్కటియే జయమునకై యొప్పదు. అనుపానమయిన మఱియొక పదార్థముతోఁగూడిన విషము భక్షింపఁబడినచోఁ బథ్యమగును. అట్లుగాక విషము మాత్రమే తినఁబడినయెడల మృత్యువు సంభవించును. (తనబలమును వైరిబలమును నెఱిఁగి తనకంటెఁ దక్కువబలముగల వైరియెడల నీతిశాస్త్రోక్తపద్ధతినిఁ

గావింపఁబడిన విక్రమమువలన జయము చేకూరును. శౌర్యము విషమువలె నపాయకరమయిన వస్తువు, రసాయనశాస్త్రము ప్రకారము శుద్ధిచేయఁబడని విషము రోగమున కప్రకృతి యొనరింపక రోగికే యపకార మొనరించుచందమున, నీతిశాస్త్రరీతిని సంస్కరింపఁబడని శౌర్యము శత్రువునకు హానిఁ గలిగించుటకు మాఱుగాఁ దనకే హానినిఁ గలుగఁజేయును. శివాజీ యౌరంగజేబుయొక్క యాస్థానమున పరవచనంబులాడి కారాగారమునకుఁ బోవలసినవాఁడాయెను; కావున సమయజ్ఞతలేని విక్రమము చేటునకుమూలము.)

53. శ్లో॥ మృదుభిర్బహుభిః శూరః పుంభిరేకో న బాధ్యతే ।
కపోతపోతకైరేకః శ్యేనో జాతు న జీయతే ॥

తా. మెత్తనయిన మనుజులచేఁ బలువురచేనయినను శూరుఁడొక్కఁడయ్యు బాధింపఁబడఁడు. పావురపుపిల్లలచే డేగయొక్కటియు నెన్నఁడును జయింపఁబడదు గదా. (సంఖ్యకంటె దారుణత్వము ప్రధానమని విచారణీయము. శత్రువులు పెక్కండ్రా, కొందఱా, యనుప్రశ్నకంటెఁ గ్రూరులా, కారా యనుప్రశ్నకుఁ దోర్బలసమాధానముఁ బడసి, కయ్యమునఁ బ్రవేశింపనగు. చలిచీమలు తీక్ష్ణములగుటచే సర్పమును బాధింపఁగల్గినవి: కావున నీదృష్టాంతము వ్యతిరేకార్థమును బోధింపదు.)

54. శ్లో॥ యేనాత్మా పణ్యతాం నీతః స ఏవాన్విష్యతే జనైః ।
హస్తీ హేమసహస్రేణ క్రీయతే న మృగాధిపః ॥

తా. జేనిచేతఁ దాను వెల పెట్టికొనుటకు యోగ్యమయినదిగా నొనరింపఁబడుచున్నదో, యయ్యదియాత్మమే జనులచేతఁ గాంక్షింపఁబడి వెదకఁబడుచున్నది. ఏనుఁగు వేయిబంగారపు ముద్రికలఁ గొనఁబడుచున్నది, సింగము కాదు (గజముయొక్క దంతాదులు పణ్యవీధికెక్కుచున్నవి; కావున గజము కోరఁబడుచున్నది. సింహదేహముయొక్క యవయవములట్టి వెలఁజేయునవి కావు; గాఁబట్టి దానికై జనులంతగాఁ బ్రయత్నించుటలేదు. లోకులు ప్రాయికముగా ద్రవ్యమునందు దృష్టిగలవారు, గుణమందుఁగాదు; ఎంతపురుషధౌరేయుఁడయినను, ధనసంపాదన నుపయోగింపనివానిని, సరకుఁగాఁ గొనరు.)

55. శ్లో॥ గుణో గుణాన్తరాపేక్షీ స్వరూపఖ్యాతిహేతవే ।
స్వభావచారు లావణ్యం తారుణ్యేన మనోహరం ॥

తా. గుణము దానిరూపముయొక్క ప్రకాశమునకు హేతువుగా నుండుటకై మఱియొకగుణము నపేక్షించుచున్నది. దేహలావణ్యము స్వభావసుభగమయ్యు, యౌవనముచే మనంబు నాకర్షించుచున్నది. (ఎంతసౌందర్యముగల నారీమణియొక్క సౌందర్యమయినను ముదిమియందు భాసింపదు. సౌందర్యమనుగుణము తారుణ్యమను గుణముతోఁగూడి ప్రకాశించును. బంగరునగయందు రత్నముయొక్క శోభ చూపట్టును. తాజ్‌మహాల్‌యొక్క వైభవము చెంతనున్న తోటవలనఁ గలుగుచున్నది; ఆతోటయొక్క గౌరవ మాభవనముతోడి సాహచర్యమున సిద్ధించుచున్నది.)

56. శ్లో॥ సులభం వస్తు సర్వస్య యాత్యనాదరణీయతాం ।
స్వదారపరిహారేణ పరదారార్థినో జనాః ॥

తా. సులభమయిన వస్తువందఱకు ననాదరణీయత్వము నొందుచున్నది. జనులు స్వభార్యను విడుచుచున్నవారై పరభార్యలకై పలవించుచుందురు. (ఆత్మస్వతఃసిద్ధముగావున దానియందు మనుజులకు మక్కువలేదు; మాయాప్రపంచ మపాయకరమయినది; దానియందాసక్తి కలుగుచున్నది. పొందఁబడని వస్తువందేదో విశేషముండునని భ్రమకలుగుచుండును; దూరపుకొండలు నునుపుగదా. వస్తువుదొరికినతోడనే దానితత్త్వము బోధపడి, యిదివఱకనుభవింపఁబడుచున్న విషయములందు లేని సుగుణము లీక్రొత్తవిషయమున లేవని తెలియఁబడును; దీని సంపాదించుటయందుఁ గల క్లేశముమాత్రమే విశేషముగాఁ బొడకట్టును. మఱియు, లోకములో బహుళాయాససంపాద్యములయిన సువర్ణాదులకు వెలహెచ్చుగానుండును; సముద్రమునుండి కైకొనఁబడు ముత్యములను జనులు బహూకరించుచుందురు. కాఁబట్టి యరిదియైన వస్తువునందె యాదరమధికమై పరఁగు.)

57. శ్లో॥ విక్రేతుం నిజమాత్మానం శాస్త్రైః సంస్కురుతే జడః ।
పరేభ్యః స్వశరీరస్య వేశ్యా భూషాం వితన్వతే ॥

తా. జడుఁడు తనయాత్మను విక్రయించుకొనుటకై శాస్త్రమున సంస్కరించికొనుచున్నాఁడు. పరులకొఱకై వేశ్య తనశరీరము నలంకారముఁ గావించికొనుచున్నది. అవును లెస్సగా మేపి దానిపాలను దాననుభవింపవలెనుగదా. అట్లుచేయక దానినమ్మువాఁడెంత శోచనీయుఁడు! వానికంటెను శోచనీయుఁ డొకఁడున్నాఁడు.

వాఁడెవ్వఁడన, కర్కశశాస్త్రాభ్యాసముచేఁ దన్ను బాగుగాఁ సంస్కరించికొని, దానిఫలమును దాననుభవింపక, దానినొరులకు విక్రయించి బ్రతుకువాఁడు; వీఁడా త్మహంతకవంటివాఁడు. ధనాదికమునకై విద్యను సంపాదించుట హేయమనిభావము.)

58. శ్లో॥ క్షణక్షయిణి సాపాయే భోగే రజ్యన్తి నోత్తమాః ।
సంత్యజ్యాంభోజకింజల్కం న ప్రార్థయతి శైవలం ॥

తా. క్షణభంగురమును నపాయకరమునయిన భోగమునందుత్తములు రమింపరు, పద్మకింజల్కమునువిడిచి నాచు నెవ్వఁడును గోరఁడుగదా. (హంస — పాదములకు నాచు సంకెలవంటిదై యపాయము నొదవించును. కాని, నీచులు కొందఱపాయకరమయిన శైవలాదులందును రాగము నెఱపుదురు.)

59. శ్లో॥ అసంభవగుణస్తుత్యా జాయతే స్వాత్మనస్త్రపా ।
కర్ణికారస్సుగన్ధీతి వదన్కైర్నోపహాస్యతే ॥

తా. లేనిగుణములను స్తుతించుటచేఁ దనకు సిగ్గుకలుగుచున్నది. కర్ణికారపుష్పము మంచివాసనగలదని పల్కుచున్నవాఁడై యొక్కఁడెవ్వరిచేఁ బరిహాసింపఁబడఁడు? (లేనిగుణముల నెట్లువర్ణించితివని తలఁచి యొక్కఁడు తానే సిగ్గుపడును. ఇతరులు నాతనిమాటఁ బాటిసేయరు.)

60. శ్లో॥ ధనాశయా ఖలీకారః కస్యనామ న జాయతే ।
దూరాదామిషలోభేన బధ్యతే ఖేచరః ఖగః ॥

తా. ధనాశచే నెవ్వఁడు ముక్కడితనము వహించి కూడని పనులొనరించి యాపదలపాలగుటలేదు ? ఆకాశమున విహరించుచు నొరులకు దొరకనిపక్షి మాంసము నందలి యాశచే బోయవాని వలఁ జిక్కుచున్నదికదా.

61. శ్లో॥ తటస్థైః ఖ్యాపితాశ్చేతో విశన్తి గుణినాం గుణాః ।
ఉత్కంఠయతి పుష్పాణాం గన్ధా వాయుభిరాహృతాః ॥

తా. గుణవన్తుల గుణములు మధ్యవర్తులచేఁ బ్రకటింపఁబడుచు మనసుఁ జొచ్చుచున్నవి. పుష్పముల వాసనలు వాయువులచేఁ గొనిపోఁబడుచుఁ జిత్తమును

రంజించుచున్నవి. (తటస్థులు — పక్షపాతములేక యథార్థముగాఁ బలుకువారు; కావుననే వారియందుఁ బ్రజలకాదరము. అట్టివారెవ్వని గుణసంపదను గూర్చి యుత్తరులతో ముచ్చటించెదరో, యాతఁడు నిశ్శంకముగా నితరులచే స్వీకరింపఁబడుచున్నాఁడు.)

62. శ్లో॥ నిజాశయవదాభాతి పుంసాం చిత్తే పరాశయః ।
ప్రతిభా ముఖచంద్రాదేః కృపాణే యాతి దీర్ఘతాం ॥

తా. ఇతరుల యభిప్రాయము పురుషుల చిత్తమునఁ దమయభిప్రాయమువలెనె భాసించును. ముఖము, చన్ద్రుడు, మున్నగువాని ప్రతిబింబము ఖడ్గతలమున దీర్ఘత్వము నొందుచున్నది. (స్థలముయొక్క యాకృతినిఁబట్టి ప్రతిబింబముయొక్క యాకృతి యుండును. తానుభావించునట్టుల నితరులును భావించుచున్నారని యొకఁడు తలంచును. పరహృదయమును దనదృష్టితోఁ జూచుటచే నిట్టిభ్రాంతి కల్గుచున్నది. కోడిగుడ్డంత బంగారములేనివాఁడుండునాయని, యంతబంగారము గలవాఁడనుకొనును.)

63. శ్లో॥ అధమం బాధతే భూయో దుఃఖవేగో న తూత్తమం ।
పాణిపాదం రుజత్యాశు శీతస్పర్శో న చక్షుషీ ॥

తా. దుఃఖవేగమెక్కువగా నీచుని బాధించునుగాని యుత్తముని బాధింపదు. చలి చేతులను గాళ్ళను శీఘ్రముగాఁ బీడించునుగాని నేత్రములను బీడింపనేరదు. (మహాపురుషులు కష్టములకుఁ బామరులవలెఁ గలవరమొందరు. సర్వేంద్రియములలోఁ జక్షువులు ప్రధానములు; ఉత్తములట్టివారు.)

64. శ్లో॥ జ్ఞానవాన్సుచిరస్థాయీ జీవేనాపి న సహ్యతే ।
తిష్ఠత్యేకాం నిశాం చన్ద్రః శ్రీమాన్సంపూర్ణమణ్డలః ॥

తా. జ్ఞానవంతుఁ డెక్కుడుకాలముండుటకు జీవుఁడయినను నోర్వఁజాలఁడు. చంద్రుఁడు సంపూర్ణమణ్డలుఁడును గాని మన్తుఁడునయి యొక్క రాత్రిమాత్రమే నివసించును. ("పాపీచిరాయుః" అనునట్టుల నజ్ఞానిపాపము లొనరించుచుఁ జిరకాలము జీవించును. మఱియు, జ్ఞాని యజ్ఞాదికర్మములను దఱచుగా నొనరింపక తమకుఁ బహువిధంగి నుపకారమొనరింపఁడుగాన దేవతలాతని జ్ఞానాభ్యాసము సహింపన్నను

గావింపఁజాలుదురని యుపనిషత్తులు కొన్ని పలుకుచున్నవి. చంద్రుని యమృతకళలను పానముచేయువారును దేవతలే. "దేవేనాపి" — అనుటవలన దేవుఁడే ఘహింపఁడు; ఇఁక మానవులమాటఁ జెప్పవలెనా, యని తెల్పఁబడుచున్నది.)

65. శ్లో॥ యత ఏవాగతో దోషస్తత ఏవ నివర్తతే ।
అగ్నిదగ్ధస్య విస్ఫోటశాంతిః స్యాదగ్నినైవ హి ॥

తా॥ దోషమెందుండివచ్చెనో యందువల్లనే యది నివర్తించును. అగ్నిదగ్ధుఁడయిన వాని విస్ఫోటమునకు శాంతి యగ్నిచేతనే కల్గును. (ఈసూత్రమునే యనుసరించి కొన్ని వైద్యప్రక్రియలు నడచుచున్నవి. ఎందువలన నొక జ్వరము సంభవించెనో యాపదార్థమునే వాడి కొందఱు వైద్యులాజ్వరము నుపశమింపఁజేయఁ జూచుచున్నారు. ముల్లును ముల్లుతోఁదీయుచున్నారు. అజ్ఞానముచేత బంధము సంభవించినది; అది యజ్ఞానముచేతనే నశించును. నేను బ్రహ్మమును గానను బుద్ధిచే సంసారముకలిగి, నేను బ్రహ్మమైయున్నాఁడననుభావముచే నయ్యది యుపగతమగుచున్నది. ఈరెండు భావములును రూపభేదముతో నొప్పుచున్నను, వాస్తవముగా నజ్ఞానవిలసితములే; "అహం-బ్రహ్మాస్మి" అను భావమును ద్వైతపరామర్శఁ జేయుచుండుటచే నవిద్యోపగతమయినదనియె నుడువవచ్చును. కాఁబట్టియే శంకరాచార్యులు "వాయునా నీయతే మేఘః, పునస్తేనైవ లీయతే" వాయువుచేతనే మేఘము నడపఁబడుచున్నది; తిరిగి, వాయువుచేతనే యది లయమొందింపఁబడుచున్నది — అని మనసుచేతనే, మాయచేతనే, బంధమోక్షముల యుత్పత్తిని వర్ణించియున్నారు.)

66. శ్లో॥ బుద్ధిమత్త్వాభిమానః కః పరప్రజ్ఞోపజీవినాం ।
అన్యదీయైరలంకారైర్నాహంకారో విభూషణే ॥

తా॥ ఇతరుల యాభరణములనుగైకొని తమదేహమలంకరించుకొని "ఓహో, నాయలంకారములు సొంపుపెంపున నితరుల యలంకరణములనెల్ల ధిక్కరించుచున్నవి!" అని యహంకారమొందువాఁడెట్లు హాస్యాస్పదుఁడగునో, ప్రజ్ఞాసంపన్నులగు నితరుల గ్రంథాదులనుండి కొన్ని వాక్యములను భావములను దస్కరించి నేనే బుద్ధిమంతుఁడనని ప్రగల్భములువలికి బ్రతుకువాఁడును నుపహాస్యుఁడగును.)

67. శ్లో॥ ఉత్తమోఽప్యధమస్య స్యాద్యాచ్ఞావసరే క్వచిత్
కౌస్తుభాదీని రత్నాని యయాచే హరిరంబుధిం ॥

తా. ఉత్తముఁడుకూడ నధమునికి నొకచో యాచించుటయందు వినమ్రముఁ గలవాఁడు కావలయు. కౌస్తుభమణి, లక్ష్మిమొదలుగాఁగల ప్రధానపదార్థములను భగవంతుఁడయిన విష్ణుండె సముద్రునిఁ బ్రార్థించెఁగదా. (ఎంతగొప్పవానికయిన నొక్కడ భిక్షకై చేయిఁజాపవలసియుండును. అతఁడధమునయినను యాచింపవలసి వచ్చును. ధర్మరాజాదులు విరాటరాజునొద్ద సేవావినమ్రులుకారె? హరిశ్చంద్రుఁడున్ను వీరబాహునికి దాసుఁడుగాఁ జేరలేదె? ఇఁక ముక్కుడి మానవులకేల యీ దురభిమానంబు?)

68. శ్లో॥ పరియత్నే సదృశే కేచిద్దైవాత్స్యుః ఫలభాగినః ।
క్షీరోదమథనాద్దేవైరమృతం ప్రాపి నాసురైః ।

తా. పరియత్నము సమానమయినను, కొందఱుమాత్రమే యదృష్టవశమున ఫలభాగులగుచున్నారు. క్షీరసముద్రముయొక్క మథనమువలన దేవతలచే నమృతము పొందఁబడెను, నసురులచే నొందఁబడియుండలేదు. (వైఫల్యమునకు దైవప్రాతికూల్యము హేతువు. దైవము పురుషకారమువలనఁ గలుగును. పురుషకారము హెచ్చుగా నొనరింపఁబడినచో, ననుకూలదైవమె కలిగి జయమొసంగెడిని. పూర్వమట్టిప్రయత్నము గావింపబడని పక్షమున, వర్తమానజన్మమున నది పుష్కలముగా నొనరింపఁబడిన యెడల, నుత్తర జన్మమునందయినను దైవమనుకూలమైనదై సంభవించి పురుషునకు లాభముఁగావింపఁగలదు. కావునఁ బురుషుఁడు శ్రేయమునకై యెల్లప్పుడును యత్నముఁ జేయుచునేయుండనగు. రాక్షసులు భంగపడిరని నిరుత్సాహ మొందవలదని భావము.)

69. శ్లో॥ గుణైః పూజా భవేత్పుంసాం నైకస్మాజ్జాయతే కులాత్ ।
చూడారత్నం శశీ శంభోః పత్రియుచ్చైశ్శ్రవా హరేః ।

తా. సుగుణములచేతఁ బురుషులకుఁ బూజకలుగవలెను; ఒక్క కులమువలననే పూజ కలుగనోపదు. చంద్రుఁడు శివునికిఁ దలమానికమయ్యెను. ఉచ్చైశ్శ్రవమను

గుణమున్న నో, యిందు(ఱ)నికి వాహనమాయెను. (ఈరెంటికిని పుట్టుసముద్ర మొక్కటియే. అయినను నొకటి మహాదేవుని శిరముపైఁ గూర్చుండఁగల్గినది; రెండవది కపిభంగిఁ జంచలుఁడగు హరినిఁ దనపై నెక్కించుకొని మోయునదాయెను. కాఁబట్టి సహోదరులయినను గుణభేదముచే గౌరవభేదఁ మొందగలరు. కులము కేవలము నుపేక్షణీయమని యాశయము కాదు; గొప్పకులమున జనన మొందుట సమ్మానమునకర్హమగును; కాని, దానికంటెను సుగుణపుంజము ముఖ్యమని భావము.)

70. శ్లో॥ తుల్యం పరోపతాపిత్వం క్రుద్ధయోః సాధునీచయోః ।
న దాహే జ్వలతోర్భేదశ్చన్దనేన్ధనయోః క్వచిత్ ॥

తా. కోపితులగు సాధువులకును నీచులకును గూడ శత్రువులను దపింపఁజేయుట సమానము. జ్వలించుచున్న చన్దనదారువునకును నితరకాష్ఠములకును దహింపఁజేయుట యందెచ్చటను భేదములేదు. (చన్దనమునకు నిప్పు తగులకుండవలెను; తగిలెనేని, నయ్యది సమీపమునఁగల వస్తువులను గాల్చివేయును; చన్దనముగదా, చల్లగానుండునని భ్రమపడఁజనదు. అటులనే, సాధువును బీడించి యాతని కాగ్రహముఁ బుట్టింపరాదు, అట్లు పుట్టించినయెడల, నతఁడు విజృంభించి యపకర్తను భస్మీభూతునిఁగాఁ జేయఁగలఁడు. మఱియు, సాధుకోప మితరునికోపముకన్న నెక్కుడుహాని నొదవించును; ఏలయున, నతఁడు శాపాయుధాది సంపన్నుండు, ఇతరుఁడన్ననో, ప్రాకృతాయుధములుమాత్రమే కల్గినవాఁడు. సాధుకోపమునకుఁ బరశురామాదుల నుదాహరణముగా స్వీకరింపనగు.)

71. శ్లో॥ భోగః పరోపతాపేన పుంసాం దుఃఖాయ న స్థిరః ।
పానమప్యసృజః క్షిప్రం స్వపీడాయై జలౌకసాం ॥

తా. ఇతరులకు సంతాపము నుత్పాదించుటచేత సంభవించిన భోగము పురుషులకు దుఃఖహేతువగును. అట్టిభోగమయినను స్థిరముగానుండునది కాదు. రాక్షసాదులు నిరపరాధుల రక్తమును పానముఁజేయుచుఁ దాణ్డవమాడువారు; కాని, యట్లొనరించుట పాపమునకు మూలమై వారి వినాశమునకే కారణమగుచున్నది.

72. శ్లో॥ నోపభోగాయ కీనాశా అర్థాన్సంచిన్వతే చిరం ।
ఆఖవః కిమలంకారానాహృత్యాత్మని కుర్వతే ॥

తా. లుబ్ధులు తామనుభవించుటకుఁగాదు చిరకాలము ద్రవ్యములను సంపాదించియుంచుట. ఎలుకలు గృహమునందలి యాభరణములను దొంగిలించి ప్రోగుచేసి తమ దేహములందవి ధరించుచున్నవా యేమి?

73. శ్లో॥ వివర్ణవచనైర్మృత్యుర్గూఢోఽప్యంతః ప్రకాశతే ।
తప్తతైలాంతరస్థోఽగ్నిర్జ్వలతి పయఃకణైః ॥

తా. లోపల దాగియున్నదయినను మృత్యువు వివర్ణవచనములచే బయటకు లేచి ప్రకాశించును. వేడిగా నొనరింపఁబడిన తైలమునందంతర్హితమైయున్న యగ్ని జలబిందువుల సంపర్కముచే బహిర్గతమగుచు భగ్గుమండును.

74. శ్లో॥ నికటస్థం గరీయాంసమపి లోకో న మన్యతే ।
పవిత్రామపి తత్రత్యా న నమస్యంతి జాహ్నవీం ॥

తా. సమీపమునున్న ఘనుఁడయినను లోకము మన్నింపదు. పవిత్రమయినదయినను గంగ నచ్చటఁగలవారు నమస్కరింపరు. (దీపస్తంభముచెంత స్తంభచ్ఛాయవలన వెలుతురుండదు; కొంతదూరమున నుండును. దేవాలయమున కత్యంత సాన్నిధ్యమున నివసించువారి కా దేవళముయొక్క మహిమ యెక్కుడై స్ఫురింపదు; దూరస్థులకు స్ఫురించును; వారు లాభము నధికముగా నొందుచున్నారు.)

75. శ్లో॥ స్వజనైః స్వాత్మవజ్జంతుర్జ్ఞాయతే గుణవాన్పరైః ।
గోపైర్గోపవదత్రాపి హరిర్దేవైర్జగత్పతిః ॥

తా. జీవుఁడు తనజనములచేతఁ దమవలెఁ దెలియఁబడుచున్నాఁడు; పరులచే నొక గుణవంతుఁడుగా భావింపఁబడుచున్నాఁడు. శ్రీకృష్ణుఁడు గొల్లలచే నొక గొల్లవాఁడుగా నొందఁబడెను; దేవతలచే జగన్నాథుఁడుగా నాశ్రయింపఁబడెను.

76. శ్లో॥ ఉత్తమస్తోషమాయాతి తదంగం పోష్యతే యది ।
వృక్షః పరిసీదతి ప్రాయః పాదాభ్యంగేన న స్వయం ॥

తా. ఉత్తముఁడు తనకంగభూతుఁడయిన తనవాఁడు పోషింపఁబడుచున్న, తాను సంతోషమొందును. వృక్షము తడుపుగా దానివేళ్ళను దడుపుటచే సంత

[illegible] స్వయముగాఁగాను. (వృక్షమునకుఁ బ్రీతిఁగలిగించుటకై వృక్షమునకంతకును [illegible] యక్కఱలేదు; దానిపాదములకడ సేచనముఁ గావించినఁజాలును. అటులనే యీశ్వరుని ప్రసాదముఁ బడయుటకాతని క్రిందనుండు నధికారులను సేవింపవలెను. అంగములకొనరింపఁబడిన సేవ యంగికిని మోదముఁగూర్చును; పాదోపచారము వ దేహి ప్రసన్నుఁడగుటలేదా? పాదములద్వారమున నెక్కి-ననీరు చెట్టునకెక్కు-వ పుష్టిఁజేయును; కరగ్రహణాదులందు నియుక్తులయినవార లుపేక్షింపఁబడిరని తానికి సేయను చేకూరదు; తన్నుమాత్రమే జనులు కొండలు గొలిచినను, దానవంత మేలు కలుగదు; ఏలయనఁ దనస్థైర్యము కేవలముఁ దనతోలేదు, తనవారితోనున్నది; కావున వారు పోషింపఁబడునెడలఁ దానుస్వయముగాఁ బోషింపఁబడకున్నను, దాను వర్ధిలఁ గలఁడు. క్షుద్రవృక్షములకుఁ బూర్ణసేచనము కావచ్చును; ఉన్నతవృక్షముల కది యక్కఱలేదు; అట్లయినను, క్షుద్రులను స్వయముగా నారాధింపవలసియున్నను, మహాపురుషుల నట్లు చేయనవసరములేదు.)

77. శ్లో॥ సర్వత్ర గుణవానేవ చకాస్తి ప్రథితో నరః ।
మణిర్మూర్ధ్ని గళే బాహౌ పాదపీఠేఽపి శోభతే ॥

తా. గుణవంతుఁడయిన నరుఁడెల్లెడలఁ బ్రసిద్ధుఁడై ప్రకాశించును. మణి మస్తకమున, గళమున, బాహువునఁబాదపీఠమునఁగూడ శోభించును. (గుణవంతుఁడెట్టిసీచస్థానమున స్థాపింపఁబడినను దనగుణమహిమచేఁ బ్రకాశించుచునేయుండును. హరిశ్చంద్రుఁడు వీరబాహుని శ్మశానవాటియందు మాత్రము సత్యధైర్య గాంభీర్యాదిగుణములు ల్లక్ష్యలుంగలేదా? మణి యెచ్చటనున్నను నియ్యది మణి యని వైశిష్ట్యమునఁదోఁచును. ఉత్తముఁడు సింహాసనమధిష్ఠించినను, వ్యాఖ్యావకారుఁడుగానుండినను, బాహాటోపమున సంగర మొనరించుచున్నను, పాదపీఠమునఁ బరిచర్యఁజేయు సేవకుఁడుగానుండినను, గూడఁ దన యనితరసాధారణగుణగణంబునఁ బ్రశస్తి వహించును. మఱియు, "గుణవానేవ" అనునది మణికి నన్వయించును—గుణముగల, అనఁగా, దారముగల, మణియే శోభించును; దారములేకున్నఁ, బడిపోవును; అటులనే, గుణమే యొకని స్థితికాధారము, గుణములేనియెడల, నతఁడు పతితుఁడగును.)

78. శ్లో॥ ఉత్తమం సుచిరం నైవ విపదోఽభిభవత్యలం ।
రాహుగ్రసనసంభూతా క్షణం విచ్ఛాయతా విధోః ॥

తా. ఆపద లుత్తమపురుషు లెక్కువ కాలముడఁచివేయవు. రాహువు మ్రింగుటవలన చంద్రునికి సంభవించిన కాంతిహీనత క్షణకాలము మాత్రమే యుండునది. (రాహువిమోక్షానంతరము చంద్రుఁడు సదీప్యమానుఁడై చూపట్టుచున్నాఁడు. ఆపదల సమయమున మహాపురుషులకుఁ గొంత తేజము తగ్గినను శీఘ్రముగా నాపదల నిస్తరించి యప్పటియట్ల శోభింపఁగలవారు. అయఃపిండము భూమిపైఁబడి లేవలేకున్నను గందుకము లేవఁగల్గినట్లు అధములు విపత్తుల వలని పాటునొంది మరల లేచుటకు సమర్థులు కాకపోయినను నుత్తములు సమర్థులరయియున్నారని భర్తృహరి వచించియున్నాఁడు. మఱియు, రాహుగ్రహణమువలనఁ జంద్రబింబమునకు వాస్తవముగా ఛేదములేదు; తమంబుచేఁ దిరోధానము మాత్రమే కలదు. ఆరీతిగా ఘనుఁడగు పురుషుని యాత్మకును దరిద్ర్యాదిలోపమున ధైర్యాదిలోప రూపమయిన భంగము కలుగదనియు వైభవము మాత్రము కొంత తగ్గుననియు నదియుఁ దాత్కాలికమయిన దగుననియుఁ దాత్పర్యము.)

79. శ్లో॥ ప్రాయః స్వభావం ముఞ్చన్తి సన్తః సంసర్గతోఽసతాం।
చణ్డాశ్వద్దాంశు సంతాపాద్ధిమాంశో రమృతాంశవః॥

తా. దుష్టుల సంబంధమువలన సత్పురుషులును ప్రాయికముగాఁ దమ సత్స్వభావమును వారు విడిచిపెట్టుచున్నారు. హిమకరుఁడయిన చంద్రుని యమృతకిరణములును జణ్డభాస్కరుని వేడివలనఁ దీక్ష్ణములగుచున్నవి.

80 శ్లో. దుర్భగః స్యాత్ప్రకృత్యా యో విభూత్యాపి స తాదృశః।
గోమయః శ్రీనివాసోఽపి తథాపి న మనోహరః॥

తా. ఎవ్వఁడు సహజముగా సౌందర్యము లేనివాఁడో యతఁడు వైభవముచేతను నట్టివాఁడె యగుచున్నాఁడు. గోమయము లక్ష్మీస్థానమయినది; అయినను నయ్యది మనోహరమైయుండదు.

81. శ్లో॥ గుణానర్చన్తి జన్తూనాం న జాతిం కేవలాం క్వచిత్।
స్ఫాటికం భాజనం భగ్నం కాకిణ్యాపి న గృహ్యతే॥

తా. జనులు ప్రాణుల సద్గుణములను బూజించుచున్నారు; ఎచ్చటను కేవల జాతిని సత్కరించుటలేదు. స్ఫటికముతోఁ జేయఁబడిన పాత్రము భగ్నమయినచో, నయ్యది యాడుకాకము చేతనయినను స్వీకరింపఁబడదు.

82 శ్లో॥ ఆగచ్ఛన్నుత్సవో భాతి యథైవ న తథా గతః ।
యథేన్దోరుదయః సాయం చకాస్తి న తథోషసి॥

తా. రాఁబోవు నుత్సవమెట్లు భాసించునో, యట్లు గతించిన యుత్సవము భాసింపదు. చంద్రునియొక్క యుదయము సాయంకాలమున నేరీతిగా శోభించునో ప్రాతఃకాలమున నవ్విధమున శోభింపదు

83 శ్లో॥ మనస్వినో న మన్యన్తే పరతఃప్రాప్య జీవనం ।
బలిభుగ్భ్యో న కాకేభ్యః స్పృహయన్తి హి కోకిలాః॥

తా. పరులవలన జీవనాధారము సంపాదించి జీవించువారు మానముగల వారుగా నెన్నఁబడరు. కాకులు పితృపిండములను దినునట్టివి కావునఁ జక్కని చిగురుటాకులను దిని సుకుమార స్వరముతో నొప్పు కోకిలలు కాకములను జూచి వాఞ్ఛింపవు.

84 శ్లో. సంతోషక్షతయే పుంసామాకస్మికధనాగమః ।
సరసాం సేతుభేదాయ వర్షౌఘః స చ న స్థిరః॥

తా. పురుషుల కాకస్మికముగా నయిన ధనప్రాప్తి సంతోష వినాశమునకై యగును. వర్షమువలనఁ గల్గిన ప్రవాహము సరస్సుల గట్టులను బ్రద్దలు చేయుటకై పనిచేయుచున్నది. అట్టిప్రవాహమయినను జిరకాలము నిలుచునది కాదు; నడుమ వచ్చిన సిరియుఁ దఱచుగా స్వల్పకాలమునకే వెడలిపోవును. (అనుకోనకుండఁ గొంత ధనము సంప్రాప్తమైనచో, నొకఁడు దానితో సంతుష్టిఁ జెందియుండఁడు; ఇంకను ధనము రావలయు ననియె కోరుచుండును. క్రమముగాఁ వ్యాపారముఁ జేయుచు ద్రవ్యమునకై ప్రయత్నించి దానిని సంపాదించిన వానికినిఁగాంక్షయుండును; కాని యది యప్రయత్నసిద్ధధనముగల వానికున్న కాంక్షకంటె హెచ్చుగానుండదు: అప్రయత్నముగా నేఁడు లక్షరూప్యములు లభింప, మఱునాఁడు కోటిరూప్యము లేల లభింపకుండునని యితఁడు తలపోయును; వ్యాపారవన్తుఁడన్ననో యనుభవముచేతఁ

కార్యకారణసంబంధము నెఱింగి పరిమితమయిన ప్రయత్నమునకుఁ బరిమితమయిన ఫలము మాత్రమే లభ్యమగునని భావింపఁగలఁడు గాన మితిమీఱిన యాశను వహింపఁడు; కృషీవలుఁడిందులకుఁ దార్కాణము.)

85 శ్లో. జాయతే దుర్గతోఽప్యాఢ్యః కాలేనాఢ్యోఽపి దుర్గతః।
భవేచ్ఛ్మశానముద్యానముద్యానం చ శ్మశానభూః॥

తా. భాగ్యహీనుఁడును గాలప్రభావమున భాగ్యవంతుఁడగుచున్నాఁడు; భాగ్యవంతుఁడును భాగ్యహీనుఁడగుచున్నాఁడు. శ్మశానముద్యానము కాఁగలదు; ఉద్యానమును శ్మశానభూమి కాఁగలదు.

86. శ్లో. ఉచ్చైరవసరే వస్తు శుభం స్యాత్సుఖకారకం।
ఉత్సవే రఞ్జయత్యాశు వాద్యం న మృతసంస్కృతౌ॥

తా. మంగళమయిన పదార్థమయినను దగిన సమయమున సుఖము గలుగఁజేయునదన్యోషిని. వివాహాద్యుత్సవసమయమునఁ బటహాదివాద్యమాహ్లాదకరమగుచున్నది; మృతసంస్కారమందట్టి వాద్యమే విషాదకరమగుచున్నది.

87 శ్లో. సంతుష్యత్యుత్తమః స్తుత్యా ధనేన మనాగధమః।
ప్రసీదన్తి జపైర్దేవా బలిభిర్భూతవిగ్రహాః॥

తా. ఉత్తముఁడు స్తుతిచేతనే సంతోషించుచున్నాఁడు; అధముఁడు విశేషమయిన ధనముచేత సంతసిల్లును. దేవతలు జపములచే ప్రసన్నతఁ గాంచుచున్నారు; భూతవిగ్రహములు బలులచే ననుగ్రహించును.

88 శ్లో. న కదాచిత్సతాం చేతః ప్రసరత్యఘకర్మసు।
తోయేషు దుగ్ధమప్యన్తః సర్పిర్నాయాతి తాం వ్రజేత్॥

తా. సజ్జనుల బుద్ధి యెన్నఁడును బాపకర్మలందు వ్యాపింపదు. నీళ్లయందుఁ బోయఁబడినను ఘృతము నీటిలోనికిఁ బాఱక పైనఁ దేలియుండును; నీటితో నైక్యము నొందదు.

89 శ్లో. స్వజాతీయ విఘాతాయ మాహాత్మ్యం దృశ్యతే నృణాం।
శ్యేనో విహంగమానేవ హినస్తి న భుజంగమాన్॥

తా. నరులయొక్క మాహాత్మ్యము తమజాతివారిని నశింపఁజేయుటకొఱకె వినియోగింపఁబడినదై చూడఁబడుచున్నది. ఆకాశమున సంచరించు ప్రాణులజాతికి సంబంధించిన శ్యేనము ఆకాశమున సంచరించునట్టి పక్షులను మాత్రమే హింసించుచున్నది, భుజంగములయిన సర్పములను కాదు.

90 శ్లో. గురుం ప్రయోజనోద్దేశాదర్చయన్తి న భక్తితః।
దుగ్ధదాత్రీ గౌర్గృహే పోష్యతే న తు ధర్మతః॥

తా. గురువును ప్రయోజనోద్దేశమున శిష్యులు పూజించుచున్నారు, భక్తివలనఁగాదు, పాలిచ్చునను కారణమున గోవు గృహమునందుఁ బోషింపఁబడుచున్నది, ధర్మబుద్ధివలనఁ గాదు.

91 శ్లో. మహతాం తాదృశం తేజో యత్ర శామ్యన్త్యనోజసః।
అస్తం యాతి ప్రకాశేన తారకా హి వివస్వతః॥

తా. ఎచ్చట నోజములేని వారందఱు నడఁగియుండి యదృశ్యులయ్యెదరో, యట్టిది గొప్పవారి తేజము! భాస్కరుని ప్రకాశముచేతఁ దారక యస్తమించును గదా.

92 శ్లో. దాతా దానస్యాన్తరా స్యాత్పృథివ్యాం
గేహే గేహే యాచకానాం సమూహః।
చిన్తారత్నస్యాస్తి సత్త్వే వివాదో
మార్గే మార్గే రేణవః సన్త్యసంఖ్యాః॥

తా. దానముయొక్క దాత పుడమియందు మృగ్యుఁడు; కాని, ప్రతిగృహంబున యాచకుల సమూహంబె చూపట్టుచున్నది. చిన్తామణియొక్క యునికి విషయంబున వివాదంబు మెండు; కాని, యేమార్గమునఁ జూచినను సైకతరేణువులే కానఁబడుచున్నవి.

93 శ్లో. నరాః సంస్కారాఢ్యా జగతి కిల కేచిత్సుకృతినః
సమానాయాం జాత్యామపి వయసి సత్యామపి ధియి।

అయం దృష్టాన్తోఽత్ర స్ఫుట కరగతోఽభ్యాసనిరతః
శుకః శ్లోకాన్వక్తుం ప్రభవతి న కాకః క్వచిదపి॥

తా. సమానజాతి సమానవయసు సమానబుద్ధియు నొప్పుచుండినను జగమునఁ గొందఱుమాత్రమే పుణ్యకర్ములు విద్యాసంస్కారమున కర్హులగుచున్నారు; అందఱును గారు. ఈవిషయమున దృష్టాంత మియ్యది:—స్ఫుటకరగతమయిన శుక మభ్యాసమువలన శ్లోకములను బఠించుటకు సమర్థమగుచున్నది, కాకము మాత్ర మిచ్చట నట్లుగాదు.

94 శ్లో. ధనమపి పరదత్తం దుఃఖమౌచిత్యభాజాం
భవతి హృది తదేవాఽఽహ్లాదకారీతరేషాం।
మలయజరసబిన్దుర్బాధతే నేత్రమన్త
ర్జనయతి చ తదేవాఽఽహ్లాదమన్యత్ర గాత్రే॥

తా॥ ఇతరులచే నొసఁగఁబడిన ధనము కూడ నుచితత్వముగలవారికి దుఃఖమే యగుచున్నది. అట్టి ధనమె యౌచిత్యములేని వారి హృదయమునందాహ్లాదముఁ గలిగించునదగుచున్నది. చన్దనరసబిన్దువు నేత్రములోఁ బడినచో దానిని బాధించును. అట్టి బిన్దువే దేహమున మఱియొక స్థలమునఁ దగిలినయెడల నాహ్లాదమును బుట్టించుచున్నది.

95 శ్లో. చారుతాశ్రియవశేన పదార్థై
ర్ధార్యతే తదనువాదిగణత్వాత్।
వేణుగో భవతి మంజు రమంజు
స్తూర్యగో హి ముఖపూత్కృతిరావః॥

తా. దాని ననువదించు గణముగుటవలనఁ బదార్థములచేఁ జారుత్వము శ్రియవశమున ధరింపఁబడుచున్నది. ముఖపూత్కారశబ్దము వేణువును జొచ్చినదై మంజుల మగుచున్నది, తూర్యమును బ్రవేశించినదగుచు మంజులము కాకయున్నది.

96 శ్లో. దుర్జనః పరిహర్తవ్యో విద్యయాలంకృతోఽపి సన్।
మణినా భూషితః సర్పః కిమసౌ న భయంకరః॥

దృష్టాంతశతకము.

తా. దుర్జనుఁడు విద్యచేనలంకరింపఁబడినవాఁడై యున్నను విడువఁదగియున్నాఁడు. సర్పము మణిచేత భూషింపఁబడినది. అయినను, నయ్యది భయంకరము కాదా!

97 శ్లో. ఆపదామాపతంతీనాం హితోఽప్యాయాతి హేతుతాం।
మాతృజంఘైవ వత్సస్య స్తమ్భో భవతి బన్ధనే॥

తా. వచ్చి మీఁదఁబడుచున్న యాపదలకు హితుఁడయినవాఁడు కూడఁ గారణత్వము నొందుచున్నాఁడు. (స్నేహితుఁడే యాపదలకు సహకారియగుచున్నాఁడు.) తల్లిజంఘయే దూడకు బన్ధనమందొక స్తంభమగుచున్నది.

98 శ్లో. సచ్ఛిద్రనికటే వాసో న కర్తవ్యః కదాచన।
ఘటీ పిబతి పానీయం తాడ్యతే ఝల్లరీ యథా॥

తా. ఛిద్రము (దోషము) గలవానియొద్ద నెన్నఁడును వాసము చేయఁజనదు. ఘటీయంత్రము హాయిగా నీటిని ద్రావుచున్నది. పాపము, ఝల్లరియను వాద్యవిశేషము కొట్టఁబడుచున్నది. (రంధ్రముగల ఘటము జలమునందుంపఁబడుచున్నది. ఆ ఘటము జలముతో నిండి మునిఁగినతోడనే కాలపరిమాణమును దెల్పుటకై ఝల్లరివాయింపఁబడుచున్నది. నీరుఁద్రాగినది ఘటము, దెబ్బలుతిన్నది వాద్యము! ఛిద్రము (రంధ్రము) గల ఘటమునకు సమీపమున నుండుటచే ఛిద్రము (రంధ్రము) లేని ఝల్లరికిని కీడుకలుగుచున్నది. కావున దుష్టుని చెంతనుండరాదు)

99 శ్లో. న స్థాతవ్యం న గన్తవ్యం క్షణమప్యధమైః సహ।
పయోఽపి శౌణ్డికీహస్తే మదిరాం మన్యతే జనః॥

తా॥ అధములతోఁగూడ క్షణమయినను నిలువఁజనదు. నడువరాదు. కల్లునమ్ము స్త్రీయొక్క హస్తమునందలి పాలనుగూడ నొకఁడు కల్లుయని తలంచుచున్నాఁడు.

100 శ్లో. ఉద్యోగః ఖలు కర్తవ్యః ఫలం మార్జారవద్భవేత్।
జన్మప్రభృతి గౌర్నాస్తి పయః పిబతి నిత్యశః॥

తా. పురుషప్రయత్నమే కదా చేయవలసినది. ఫలము చేయనక్కఱలేదు; ఉద్యోగమొనరించిన వానికి ఫలము పిల్లివలె వచ్చును. జన్మము మొదలు గోవులేదు. అయినను నిత్యమును పాలను ద్రాగును. (పిల్లికిఁ బాలు లభించినటుల నొకనికిఁ ఫలము ప్రాప్తమగును. అది గోవును గొనియుండలేదు, మేపియుండలేదు, తద్విషయమున నట్టి పరిశ్రమయుఁ జేసియుండలేదు. అయినను గోక్షీరములను మార్జాలమనుభవించుచునే యున్నది. పిల్లి చేసినపని భాగ్యవంతునిగృహము నాశ్రయించుట. అవ్విధమునఁ బురుషకార మొనరించిన వానికి ఫలమనాయాసముగాఁ జేకూరఁగలదు. మార్జారవత్ = మార్జారమునకు వలెనే, మార్జారమునకెట్లో యట్లనే. లేదా, పిల్లికాళ్లశబ్దము వినఁబడకుండ మెల్లగా వచ్చినట్లు ఫలము ఎప్పుడు వచ్చునో తెలియఁబడకయే వచ్చును. కొందఱికొక్క గోవయిన నుండదు; అయినను క్షీరము మాత్రమెట్లో నిత్యము దొరకుచునేయుండును.)

101 శ్లో. ఇయం కుసుమదేవేన కవినైకేన నిర్మితా ।
దృష్టాంతకలికా నామ జృంభతాం కవిమానసే ॥

తా. కుసుమదేవుఁడను నొక కవిచే నిర్మింపఁబడినదియు దృష్టాంతకలికయను ప్రసిద్ధిగలదియునయిన యిది (ఈశతకము) కవుల మానసమందు వికసించుఁగాక ! (కుసుమ, కలిక, యను పదములవలన మానసమునందనఁగా మానసమునందనఁగా మానససరోవరమందనియు నర్థము.)

26 శ్లో॥ కాసీసము=మైలతుత్తము.

73 శ్లో॥ "మృత్యుః" అను దానికి బదులుగా "మన్యుః" అనిపాఠమైయుండవచ్చును. మన్యుః=కోపము.

శ్లో॥ 81. కాకిణీ=గవ్వ. భగ్నమైన స్ఫాటికపాత్రి గవ్వతోనయినను (గవ్వ యిచ్చియైనను) గొనఁబడదు.

శ్లో॥ 82 కోవెలలు కాకములనుండి యొద్దియు స్వీకరింపఁగోరవు.

శ్లో॥ 89. శబరమతులయిన మహాత్ముల మాహాత్మ్యము స్వజాతి నిర్మూలనమునందేకదా చూపట్టుచున్నది!

శ్లో॥ 98. దృష్టాంతము కరతలగతము.

ఇట్లు శ్రీకుసుమదేవ నిర్మిత దృష్టాంతశతకము గో. హరిశ్చంద్రరావుచే
రచియింపఁబడిన యాంధ్రటీకతో సమాప్తమయినది.